


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 334 శుక్రవారం 29-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## తరచూ స్కూళ్లు, హాస్టళ్లను

# తనిఖీ చేయాలి

### పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి

**తొలి సమయం హైదరాబాద్, నవంబర్ 28:** విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల



తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

### దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..

### కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్


**తొలి సమయం హైదరాబాద్,నవంబర్ 28:**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమ తులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

# సంక్రాంతికి పంచాయతీ భేరి!

- జనవరి 14న నోటిఫికేషన్.. ఫిబ్రవరి రెండోవారంలో ఎన్నికలు
- 3 దశల్లో నిర్వహణ.. తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీలకు
- ఇద్దరు పిల్లలకు మించి సంతానం నిబంధన ఎత్తివేత
- సమగ్ర కులగణనపై డిసెంబరు 10 వరకు నివేదిక
- అనంతరం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- కొన్ని మండలాల్లో పెరగనున్న ఎంపీటీసీ స్థానాలు
- రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు.. ఈలోపు రైతుభరోసా
- 12,867 పంచాయతీలు
- 538 జడ్పీటీసీలు
- 5,817 ఎంపీటీసీలు



**హైదరాబాద్, నవంబరు 28:** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర సర్కారు దృష్టిపెట్టింది. రానున్న సంక్రాంతికి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఫిబ్రవరి రెండో వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలను ఒకేరోజు జరిపితే ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. సర్పంచ్ ఎన్నికలు ముగిశాక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులకు 'ఇద్దరు పిల్లలకు మించి సంతానం' నిబంధనను ఎత్తివేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపైనా వేగంపెంచినట్లు సమాచారం. వీటికి సంబంధించిన నిబంధనలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి బిల్లుపెట్టి.. ఆమోదింపచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం పూర్తయింది. అయితే గత 10నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

# నేడు దీక్షా దివస్..

### తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

### అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**హైదరాబాద్,నవంబర్ 28:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్దపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## మూసీ ప్రాజెక్టుతో

# రియల్‌ఎస్టేట్ వ్యాపారం : హరీశ్‌రావు

**తొలి సమయం హైదరాబాద్, నవంబర్ 28:** ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు



వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

## సంగారెడ్డి జిల్లాలో

# భారీ అగ్నిప్రమాదం

### బయటకు పరుగులు తీసిన కార్మికులు

**సంగారెడ్డి, నవంబర్ 28:**

సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ-2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి.

ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# ప్రజా పాలన అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడమేనా!

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాదం చిన్న చంద్రన్న



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:** ప్రజాపాలనంటూ అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముట్టికాయలు వేసినప్పటికీ మారకపోవడం సరి కాదన్నారు నారాయణపేట జిల్లా మగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తిని తీవ్ర స్వస్థతకు గురయ్యారు అన్నారు ఆ సంఘటనపై హైకోర్టు జోక్యంతో హడావిడి చేస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు మధ్యాహ్న భోజన పథకంలో కేంద్రం మార్గదర్శకాలను గాలికొదిరారని దొంగ నిద్ర నటిస్తూ భావిభారత పౌరులైన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సిగ్గుచేటు అన్నారు ఒకే స్కూల్లో మూడుసార్లు భోజనం కలుషితమైందని.. బయట తీసుకున్న పదార్థాల వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అధికారుల తప్పులను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని డిమాండ్ చేశారు అన్ని వర్గాల ప్రజలకు అందవలసిన సేవలు సకాలంలో అందకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిక చేశారు మగనూరు ఆహార పదార్థాల కలుషితంపై పిడిఎస్యు నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా అర్ధరాత్రి 20 మందిని అర్ధరాత్రి అరెస్టు చేయడం అనేది ఇచ్చిన గ్యారెంటీలలో ఏడవ గ్యారంటీని తుంగలో తొక్కడమేనన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు ముంజంపల్లి వీరన్న డివిజన్ సహాయకార్యదర్శి బిల్లా కంటి సూర్యం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య సహాయ కార్యదర్శి పాపారావు బూర్గుల మోస తదితరులు పాల్గొన్నారు

# సిరాలేని.. సరిలేని పెన్ బాబుకు

### - హైకోర్టు డిప్పకాయ - తప్పుడు పిల్ ప్రేలాపనకు తగిన శాస్తి
### - రూ.50 వేల జరిమానా - రాజకీయ దురుద్దేశంపై ఆగ్రహం



**తొలి సమయం అమరావతి నవంబర్ 29:** బెజవాడ పెన్ బాబు , సమాచార చట్టం మాజీ కమీషనర్ విజయ్ బాబుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రూ.50 వేల జరిమానాను విధించింది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఆర్టీఐ కమిషనర్ గా క్యాబినేట్ హోదాను అనుభవించారు. వైసీపీ హయాంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా అదే క్యాబినేట్ హోదా పొందినందుకు కృతజ్ఞతగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన అసభ్య కలంధీరుల కోసం .. ఆయన న్యాయపోరాటానికి దిగారు. సోషల్ మీడియా పోస్టులు పెట్టినోళ్లను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారంటూ కోర్టులో తన వ్యాజ్యంతో రెచ్చిపోయారు, కానీ ఆయన వేసిన వ్యాజ్యం వెనుక పూర్తిగా రాజకీయదురుద్దేశాన్ని ధర్మాసనం గ్రహించింది. గుర్తించింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ రూ.50 వేల జరిమానాను విధించింది. నెల రోజుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీలో రూ.50 వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని దివ్యాంగుల సంరక్షణ కోసం వినియోగించాలని తెలిపింది.

**హైకోర్టు ఆగ్రహం**

ఈ పిటిషన్ లో ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విస్మరించారని హైకోర్టు ధర్మాసరం వ్యాఖ్యానించింది. అసలు తమ హక్కులు తెలియకుండా సోషల్ మీడియాలో పోస్టులు ఎలా పెడతారని ప్రశ్నించింది. సోషల్ మీడియా పోస్టులు పెట్టే ప్రబుద్ధులు ఖరీదైన ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు వాడుతున్నారని పేర్కొంది. ఇలాంటి వారి తరపున పిల్ వేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించింది.

**అసలు పిల్ ఉద్దేశం తెలుసా?**

సమాజంలో తమ బాధను చెప్పుకోలేని వారి కోసం వేయాల్సిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రాజకీయ దురుద్దేశంతో వేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా వల్గర్ లాంగ్వేజ్ వాడుతున్నారని హైకోర్టు వెల్లడించింది. సోషల్ మీడియాను ఇష్టానుసారం వినియోగించుకుంటే న్యాయపరంగా అది నేరమేనని స్పష్టం చేసింది. కిరాయి మూకలుగా పని చేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిని శిక్షించాల్సిందేనని తేల్చి చెప్పింది.

# నవంబర్ 29 వ రోజు దీక్షా -దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపు



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:** నవంబర్ 29వ తేదీన తెలంగాణ దీక్ష దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు శ్రీ దిండిగల రాజేందర్ గారి కార్యాలయం పార్టీ శ్రేణులతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగల రాజేందర్ గారు పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకులు మన కేసీఆర్ గారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ గారు చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కెటిఆర్ గారి పిలుపు మేరకు తేదీ:-29-11-2024 శుక్రవారం రోజున ఉదయం 10:00 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం గల బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో దీక్ష -దివస్ కార్యక్రమం నిర్వహించబడును.కావునా నవంబర్ 29వ తేదీన చేపట్టే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పకుండా స్వచ్ఛందంగా కొత్తగూడెం కి తరలిరావాలని పిలుపునిస్తున్నము..జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవీలాల్ నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ టీబీజీకె ఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావు సింగ్ నాయక్, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల పోషం, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఎండి జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, లలిత్ కుమార్ పాసి, పాలడుగు రాజశేఖర్, పాల్గొన్నారు

# ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్..

**హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

## మందకృష్ణ మాదిగ పై ముత్తినేని వీరయ్య అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

### జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎండి పాషా

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:** వికలాంగుల ఆత్మబంధువు మంద కృష్ణ మాదిగను వికలాంగుల కమిషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అనుచిత వాక్యాలు వెంటనే వెనుకకు తీసుకోవాలని మానుకోట జిల్లా వికలాంగుల పోరాట హక్కుల సమితి అధ్యక్షులు ఎండి పాషా డిమాండ్ చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వికలాంగుల హక్కుల కోసం మాట్లాడే మందకృష్ణ మాదిగపై నోరు దారుణం సిగ్గుచేటు అన్నారు. గతంలో కాంగ్రెస్లో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు వికలాంగుల ఉద్యమంలో పాల్గొన్నావు ఇవ్వాళ అధికారంలో ఉన్నానని గతాన్ని మరిచి పోయి మాట్లాడం సంస్కారం కాదు అన్నారు నిండు సభలో మందకృష్ణ మాదిగ గారు అంటే నాకు అభిమానం అని సీఎంత్ రెడ్డి అంతటి వారు అన్నారని అన్నారు మందకృష్ణ మాదిగ పై మాట్లాడిన అనుచిత వాక్యాలు నీ విజ్ఞతకేర్ వదిలేస్తున్నామని అన్నారు.

### ఎసిబి వల్లలో చిక్కిన పంచాయతీ రాజ్

## అవినీతి చేప జి కార్తీక్

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:**





వరంగల్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కార్యాలయంలో డ్రాయింగ్ విభాగంలో పనిచేస్తున్న సహాయ ఇంజనీర్ జీ, కార్తీక్ ఏసిబి పన్నిన 12వలలో చిక్కారు వివరాల్లోకి వెళితే.. ఫిర్యాదు దారుని చేత (ఏం జి ఎన్ ఆర్ ఇజి పథకం) వర్ధన్నపేట మండలంలోని పూర్తి చేయబడిన సిసి రహదారుల నిర్మాణపు పనులను పరిశీలన చేసి తొమ్మిది లక్షలు విలువ అయిన బిల్లులను నిర్ధారణ చేసేందుకు 5000 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అనిషా అధికారులకు పట్టుబడ్డారు. వరంగల్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ వారి కార్యాలయం లోని డ్రాయింగ్ విభాగంలో పనిచేసే సహాయక ఇంజనీర్ జి కార్తీక్.. ఎవరైనా లంచం అడిగితే 10 64 డయల్ చేయాలని ఏసీబీ అధికారులు మనవి చేశారు

### ఇల్లందు దళ కమాండర్ పూనెం రమేష్‌ను

## వెంటనే కోర్టులో హాజరు పరచాలి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:**



సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల దళ కమాండర్ పూనెం రమేష్ బాబు యలియస్ రమేష్ ఎల్లాపురం గ్రామం లో ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న రమేష్ ను ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేశారు. తనకు ఎలాంటి ప్రాణహాని తలపెట్ట కుండా కోర్టులో హాజరు పరచాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య. ఇల్లందు మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) రాష్ట్ర నాయకులు నాయిని రాజు లు డిమాండ్ చేశారు. ఇల్లందు పోలీసులు అరెస్టు చేసిన పూనెం రమేష్ అరెస్టును బహిర్గత పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ అరెస్టును సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పందా) జిల్లా నాయకులు ఈ సం శంకర్, మాచర్ల సత్యం, ఆర్ఎస్సి బోస్, బుర్ర వెంకన్న, వై సావిత్రి , పూనెం కుమార్, పి డి ఎస్ యు నాయకులు కాంపాటి పృధ్వి, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు ఖండించారు. అరెస్టు చేసిన పూనెం రమేష్ ను కోర్ట్ లో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.

## విశాఖను భయపెడుతున్న డయేరియా కేసులు..

**అమరావతి, నవంబర్ 28:** మహా విశాఖ నగర పాలక సంస్థలో డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో చాలావరకు భయాందోళనలు నెలకొన్నాయి. విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం నగరంలో డయేరియా కేసులు ఒక్కసారిగా 13 నుంచి 16 వరకు నమోదయ్యాయి. దీంతో నగరంలో భయాందోళనలు మొదలయ్యాయి. సాధారణంగా చలికాలం మొదట్లో, వర్షాకాలం మధ్యలో ఎక్కువగా డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. అయితే ఈ శీతాకాలం సీజన్లో ప్రస్తుతం 16 కేసులు నమోదు అవడంతో అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఎందుకు 16 కేసులు నమోదు అయ్యాయనే విషయం మీద ఇప్పటికే విచారణ మహా విశాఖ నగర పాలకసంస్థ (జీవీఎంసీ) పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. ఈ 98 వార్డుల్లో మురికివాడలనేవి చాలా తక్కువగా ఉన్నాయి. 98 వార్డుల్లో 15 నుంచి 20 కి లోపే వేళ్లపై లెక్కపెట్టుకునేలా మాత్రమే మురికివాడల్లో నివసించే ప్రజలు ఉంటున్నారు. అటు గాజువాక నుంచి ఇటు భీమిలి వరకు చాలా వరకు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది అప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఉదయం ఇళ్ల వద్ద చెత్తలు తీసే దగ్గరనుంచి సాయంత్రం వరకు చాలా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేస్తోంది. ఇక డయేరియా ఎక్కువగా వచ్చేది నిల్వనీరు, మురుగునీటి వల్లేనన్న సంగతి తెలిసిందే. ఈ అపరిశుభ్ర నీటిని ఆశ్రయించి దోమలు, ఈగలు వంటి కీటక జాతి పుడుతుంది. ఇందులో కొన్ని రకాల దోమల వల్ల డయేరియా కేసులు వచ్చే అవకాశం నేపథ్యంలో ప్రస్తుతం అన్నిచోట్ల కూడా శానిటేషన్‌ను తీవ్రతరం చేసింది జీవీఎంసీ. ప్రస్తుతం విశాఖపట్నం, గోపాలపట్నం అలాగే 104 ఫోర్ ఏరియా ప్రాంతంలో డయేరియా కేసులు నమోదయ్యాయి.

# పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**





**తొలి సమయం వరంగల్ నవంబర్ 29:**
తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించి, ప్రజల సమస్యలను సావధానంగా విని, సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కొండా మురళీ మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు ఏ సమస్యలున్నా నేరుగా పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని, అదేవిధంగా కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపదోచ్చినా కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా కొండా మురళీ మరోసారి స్పష్టం చేశారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు క్యాంపు కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వస్తున్న సందర్భంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గురువారం నుంచి మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కొండా మురళీ ప్రారంభించారు. ప్రజాసమస్యలు తెలుసుకొని అక్కడికక్కడ పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధించాలి

**- పూలే ఆదర్శంగా సమాన విద్యను సాధించాలి - పూలే స్ఫూర్తితో సామాజికన్యాయ పోరాటం**



**తొలి సమయం హనుమకొండ నవంబర్ 29:**
జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సభలో నాయకులు సాయిని నరేందర్, జిలుకర శ్రీనివాస్, తాడిశెట్టి క్రాంతి కుమార్ వేల సంవత్సరాల నుండి విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరమైన ఎస్సి, ఎస్టీ, బి.సి, మైనార్టీ ప్రజలు స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు అయినా అదే దుస్థితి కొనసాగుతుందని, మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో 90 శాతంగా ఉన్న ప్రజల విముక్తి కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, పూలే యువజన సంఘాల సమాఖ్య అద్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం, ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ లో గురువారం జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. భారతదేశ ఆధునిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అన్ని రంగాల్లో తన ప్రతిభను చూపెడుతూ బహుజన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి గా నిలిచారని, విద్యతోనే సమూల మార్పు చెందుతుందని మహిళలకు, ఎస్సి, ఎస్టీ బి.సి లకు విద్యను నేర్పించి ఎన్నో పాఠశాల నెలకొల్పి సత్యశోధక్ సమాజ్ ద్వారా విప్లవాత్మమైన మార్పును తీసుకొచ్చారని ఆయన ప్రేరణతో చత్రపతి సాహు మహారాజ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్లు విద్యను ప్రోత్సహించి రిజర్వేషన్లను కల్పించారని అన్నారు. ఎన్నో మహోన్నత కార్యక్రమాలకు నాంది పలికిన పూలే స్ఫూర్తితో బహుజన వర్గాల హక్కులు సాధించుకోవాలని అన్నారు. రైతులు, కూలీలు, కార్మికుల హక్కుల కోసం ఎన్నో సంఘాల ఏర్పాటు చేసి పోరాటం చేశారని అన్నారు. జ్యోతిబాపూలే ను అంబేద్కర్ గురువుగా ప్రకటించుకున్న గొప్ప నాయకుడని, విద్య లేనందునే విజ్ఞానం, చైతన్యం, నైతికత లేకుండా పోయిందని తద్వారా శూద్రులు అణచివేయబడుతున్నారని అన్నారు. ప్రజల బానిసత్వాన్ని ఆనాడే గుర్తించిన పూలే గులాంగిరి గ్రంథం వ్రాయడమే కాకుండా వీధి నాటకాల ద్వారా ప్రజలను ఎంతో చైతన్యం చేశారని, దురాచారాల పేరుతో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను, అవమానాలను ఎదురించిన పూలే దంపతులకు నేటి సమాజం ఎంతో రుణపడి వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ మాట్లాడుతూ సమాజంలో సగబాగమైన మహిళల అభివృద్ధి కోసం పూలే దంపతులు చేసిన త్యాగపూరిత పోరాటం చేశారని, వారి విద్యా పోరాటం వల్లనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను చట్టసభల్లోకి రాకుండా బిజెపి పాలకులు కుట్రలు చేస్తున్నారని, మహిళా బిల్లులో బి.సి కోటా గురుంచి దేశవ్యాప్త పోరాటానికి మహిళలు సిద్ధం కావాలని అన్నారు. బి.సి జపం పాడుతున్న ప్రధాని మోడీ బి.సి లకు అన్యాయం చేస్తూ ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లతో ఆధిపత్య వర్గాలకు మేలు చేస్తున్నారని అన్నారు. జనగణనలో కులగణన చేర్చాలనే బీసీల డిమాండ్ ను పక్కదోవ పట్టిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఒక్కటిగా కలిసుండే బహుజన ప్రజలను మతాల పేరుతో చీల్చుతున్న బిజెపి కుట్రలను పసిగట్టి ఐక్యంగా పోరాటం చేసి హక్కులతో పాటు బహుజన రాజ్యాధికారం సాధించననాడే పూలే కు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, బుద్ధిస్ట్ సొసైటీ నాయకులు మిద్దేపాక ఎల్లన్న, పబ్లిక్ గార్డెన్ మాజీ అద్యక్షులు వల్లాల జగన్ గౌడ్, న్యాయవాదులు యగ్గడి సుందర్ రామ్, మహేందర్, వివిధ సంఘాల నాయకులు తాటికొండ సద్గుణ, సింగారపు అరుణ, జల్లెల కృష్ణమూర్తి, నారాయణగిరి రాజు, రాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురాసి విక్రమ్, నలుబాల రవికుమార్, కర్రే చంద్రశేఖర్, కొండి కృష్ణ గౌడ్, అనిశెట్టి సాయి తేజ, నలుబోల సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పని సరి

**- సూపర్ సిక్స్ పథకాలకూ కార్డు ఉండాల్సిందే - ప్రతి ఒక్కరికీ సంక్రాంతిలోపు రేషన్ కార్డు**

**అమరావతి, నవంబర్ 28:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంతకంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ది పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది.

ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాలన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్దిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేది వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది. ఇప్పటి వరకు రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వెనుక అర్థం ఏమిటంటే గతంలో సీఎంలుగా పని చేసిన వారి ఫోటోలను తొలగించి ..ఏపీ ప్రభుత్వ గుర్తింపు ఫోటోతో కార్డుల్లో కొత్తగా చేరిన సభ్యులు, లేదంటే లేని వ్యక్తుల పేర్లను తొలగించి అప్‌డేట్ చేయనుంది.

## గణిత ప్రతిభ పరీక్షలను విజయవంతం చేయండి

**కాసం శ్రీనివాసరావు రాష్ట్ర కౌన్సిలర్, తెలంగాణ గణిత ఫోరం**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:**



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా, మరియు రాష్ట్ర విద్యాశాఖ జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో నేడు మండల స్థాయిలో ప్రతిభా పరీక్ష నిర్వహించబడును అని తెలంగాణ గణిత ఫోరం కౌన్సిలర్ కాసం శ్రీనివాస్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 మండలాల హెడ్ క్వార్టర్ లో ప్రతిభా పరీక్ష నిర్వహించబడుతున్నది అన్నారు తెలుగు మీడియం నుండి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురు రెసిడెన్షియల్ మోడ్ నుంచి ముగ్గురు మొత్తం తొమ్మిది మందిని జిల్లా స్థాయికి పోటీ పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో తొర్రూరు మండలం జడ్పీహెచ్ఎస్ మాటేడు పాఠశా లలో డిసెంబర్ 11వ తేదీన పరీక్ష ఉంటుంది అన్నారు. ఇందులో నుండి తెలుగు మీడియం నుంచి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుంచి ముగ్గురు రెసిడెన్షియల్ 3 నుంచి ముగ్గురు మొత్తం తొమ్మిది మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది ఎంపికైన వారికి రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 18వ తేదీన ప్రతిభా పరీక్ష నిర్వహించబడుతున్నది. విద్యార్థులను ఇప్పటినుండి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే విధంగా ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయి అని తెలియజేశారు

## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక చర్యలకు కఠినమైన శిక్షలు

**రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి**




**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:**
పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష హరులేనని అందుకు కఠినమైన శిక్షలున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ అన్నారు గౌరవ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. మహిళలు తను పనిచేసే ప్రదేశాలలో ఏవైనా లైంగిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే వారు న్యాయమూర్తులు కమిటీ సభ్యులుగా ఉన్న కమిటీకి విన్నవించుకొని న్యాయం పొందవచ్చని అన్నారు నేరం రుజువైతే వారిపై కఠినమైనటువంటి చర్యలు ఉంటాయని అన్నారు శాఖాపరమైనటువంటి క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోబడతాయని అన్నారు .ఈ క్రార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్ మరియు కోర్ట్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో హనుమాన్ దేవాలయం అభివృద్ధికి శ్రీకారం

**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29:**



మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ దేవాలయం అభివృద్ధికి చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామంలో దాతల సహకారంతో దేవాలయం వెనకాల గల ఖాళీ స్థలంలోఒక రూమ్ నిర్మాణానికి గురువారం రఘుపతి రెడ్డితో పాటు గ్రామస్తులు భూమి పూజ చేసి ముగ్గును పోశారు ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ నూతన చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం

**తొలి సమయం హన్మకొండ నవంబర్ 29:**
హనుమకొండ జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ మల్లెల జ్యోతి, అనిల్ కుమార్ పసుల లావణ్య రమేష్ మార్క ఉమా రఘుపతి గౌడ్ ఏకు రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వాసవి క్షేత్రంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన !





**తొలి సమయం, పెడన, నవంబర్ 28**
పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయము నందు గోపూజ, గణపతి పూజ, మహాన్యాసం, కుంకుమ పూజ, లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమాలను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న, మంజులత దంపతులచే శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు రుత్వికులు చావలి సత్యనారాయణ, స్వర్ణ తేజ, సిస్టు శ్రీ హర్ష, ఆకెళ్ళ శివ, స్వర్ణ సుబ్బారావు, లంక హనుమంతు, మామిడిపల్లి మల్లి అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ సభ్యులు జల్లూరి గంగ భవాని, పొట్టూరి లక్ష్మి, కొల్లిపర పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**గ్రంథాలయంలో నెల రోజులపాటు మధ్యాహ్న భోజనం అందిస్తానని వెల్లడి**
**యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి**
**వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా**
**నిజామాబాద్ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**



**తొలి సమయం, నిజామాబాదు, నవంబర్ 28**
నిజామాబాద్ లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు.చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు. యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.




# మహిళలపై జరుగుతున్న దాడులను, ఆగాయిత్యాలను ప్రతి ఒక్కరు అరికట్టాలి

**తొలి సమయం, హన్మకొండ, నవంబర్ 28**
మై చాయిస్ ఫౌండేషన్ హన్మకొండ వారి అధర్యంలో నిర్వహించబడిన బాలికలు,మహిళాపై హింసాను అంతం చెయ్యడానికి 16 రోజులు కార్యక్రమంలో భాగంగా భాధవారం స్థానిక జులైవాడ జంక్షన్ లో చైతన్యర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న సుబెదారి సర్కిల్ ఇన్సెపెక్టర్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు,మహిళలపై జరుగుతున్న దాడులను వారిపై జరిగే ఆగాయిా త్యాలను అరికట్టియెందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ప్రజలు కూడా చుట్టూ ప్రక్కల జరిగేటువంటి వాటిని కూడా చూస్తూ ఉండకూడదని పిలుపు నిచ్చారు. విశిష్ట స్థానిక డివిజన్ పెద్దలు కోటేశ్వరావు,విజయ్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అపరిచితుల వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండాలి మన చుట్టూ జరిగేటువంటి దాడులను కూడా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.భాస్కర్ రావు ప్రొపెసర్ మాలట్లాడుతూ సమాజంలో జరిగేటువంటి మహిళా పట్ల బాలికల పట్ల ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేశారు. స్థానిక పెద్దలు సంపత్,ప్రసాద్, విజయ్ నాయక్, ఈ సేవ కార్యక్రమంలో మై చాయిస్ ఫౌండేషన్ కౌన్సలర్ రత్న శ్రీ లీగల్ అడ్వాసర్ కవిత,



ప్రోగ్రాం కోఆర్డినేటర్ మునిక రిన, ఫెమెల్ పిస్ మేకర్ నూశ్రత్,నాజమా, నాజనీన్ లలిత మయూరి మేల్ పిస్ మేకర్ విజయ్ అనిల్ శ్రీనివాస్ షోలం చర్చి పాస్టర్ దానిల్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా జ్యోతిరావు పూలేకు ఘనమైన నివాళి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

**తొలి సమయం, ఎల్కతుర్తి, నవంబర్ 28**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలతో పూలే చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించారు. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పిస్తూ విద్యపై మళ్లించి వెలుగులు నింపిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఇవే కాకుండా స్వేచ్ఛ సమానత్వం జ్ఞానం మూడు నమ్మకాల ఆచారాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్త్రీలకు విద్య పైపు మళ్ళించడం కోసం ప్రాణాలను



సైతం లెక్కచేయకుండా బలహీన వర్గాలకు జ్ఞానం అందించాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను మొదటగా బోధించిన తరువాత గ్రామ గ్రామాన తిరుగుతూ విద్య బోధన నేర్పిన తను ఆ ఫలాలే ఇప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో చీకటి నుండి చీల్చుకుంటూ వచ్చిన వెలుగుల వలె వెలుగుతున్నారని అన్నారు. ఇలాంటి గొప్ప సంస్కరణలు చేసిన విద్యావేత్త ఉద్యమకారుడికి మరోసారి ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సంతాజి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ , సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్, బొల్లె పోగు రమేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, గోపాల్పూర్ ఉపసర్పంచ్ స్వేచ్ఛ, దామెర మాజీ వార్డ్ మెంబెర్ రాజేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు సాహూ, నితిన్, కోరే పున్నం చందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి



**తొలి సమయం, కరీంనగర్, నవంబర్ 28**
కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో జ్యోతిబాపూలే వర్ధంతిని కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి డిసిసి లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్, డిసిసి లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్లు కొత్తకొండ శంకర్, లింగంపల్లి శ్రీకాంత్, జాయింట్ కన్వీనర్ సృజన్, బొడ్డు రాజు, సీనియర్ న్యాయవాదులు బద్దం నరసింహారెడ్డి, వేల్పుల బాలకిషన్ రావు, రాచకొండ ప్రభాకర్, కొత్త ప్రకాష్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో అందరూ చదువుకోవాలనే

# ఆలోచన ఉన్న వ్యక్తి పూలె

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి సమయం,చిగురుమామిడి,నవంబర్ 28**
చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గురువారం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, సిద్ధిపేట కలెక్టర్ మను చౌదరి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ సంస్కర్త , మానవతావాది అయిన పూలే ఆశయాలను, సమాజంలో అందరూ చదువుకోవాలనే గొప్ప స్ఫూర్తిని మనమందరం కొనసాగించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఒక పూట తినకున్న కూడా మీ పిల్లలను మంచిగా చదివిపించాలనివారిని బాధ్యత గల పౌరులుగా తయారుచేసి మంచి సమాజ నిర్మాణంకోసం పాటుపడాలని కోరారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసంపోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి అభ్యున్నతికి పాటుపడిన మానవతావాది, అంటరానితనం,కులవ్యవస్థ నిర్ములనకు పాటుపడిన మహోన్న తమైన వ్యక్తిత్వం పూలె సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ధాన్యం రైతులకు పేమెంట్ చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**తొలి సమయం, హన్మకొండ నవంబర్ 28**



ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఆన్లైన్ చేసి పేమెంట్ త్వరగా వచ్చేలా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు. గురు వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి పేమెంట్ చెల్లింపుల అంశం పై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు, ఆన్లైన్ చేయడం, రైతుల పేమెంట్ గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతులకు పేమెంట్ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా వెంటనే పేమెంట్ చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 134 వ మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

**తొలి సమయం, కరీంనగర్,నవంబర్ 28**



కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే 134వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆర్టిఐ (సమాచార హక్కు విజ్ఞాన సమితి) రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం అనంతరం వారు మాట్లాడుతూ మాహాత్మా గాంది కంటే పూర్వమే మాహాత్మ గా పిలువబడ్డ సామాజిక ఉద్యమకారుడు మాహాత్మా జ్యోతీరావు పూలే ! సంపద, కీర్తి, వైభవోపేతమైన జీవితం ఇవేవీ మానవతకు సార్థకత కలిగించేవి కావు! సొంతానికి బతికే మానవమాత్రులు అనేకమంది ఉంటరు. బహు కొద్దిమందే సమాజం కోసం బతుకును తీర్చిదిద్దుకుంటారు. అలాంటి కోవలోకి చెందిన వ్యక్తే పూలే విద్యే వికాసానికి పునాది. విద్య ద్వారనే ఉన్నతంగా ఎదుగవచ్చని ఆనాటి కాలంలోనే గ్రహించిన సామాజిక వైద్యుడు ! అణగారిన వర్గాల కోసం జీవితయాత్ర సాగించిన మహనీయులు ! భారత దేశపు ప్ర ప్రథమ సమాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే ! ఆనాటి రోజుల్లో ఉండే వర్ణ వ్యవస్థను రూపుమాపుటకు , ప్రజల్లో సాంఘీక చైతన్యం తీసుకురావడానికి విశేషంగా కృషి సల్పిన మహనీయుడు పూలే! పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన ప్రజల మనిషి ! బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు ! మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన విద్యావేత్త ! సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాత ! సమాజంలో బాల్య వివాహాల నిర్మూలణ , విధ్యా వ్యాప్తి కోసం విశేషంగా కృషి సల్పిన సమాజ హితుడు ! తన సత్య శోధక సమాజ స్థాపన ద్వారా సంస్కరణోద్యమానికి నాంది పలికిన మహనీయుడు కొనియాడారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101